మువ్వన్నెల జెండా మురిసేలా..



రాజంపేట: గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న రాజంపేట సబ్ కలెక్టర్ అహ్మద్‌ఖాన్



గౌరవ వందనం చేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు



సంబేపల్లె: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న దృశ్యం

రాయచోటి : గణతంత్ర భారతావనికి సమున్నత కీర్తి పెంపొందాలని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో శ్రీకాంత్‌రెడ్డితోపాటు జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ జెండాకు వందన స్వీకారం చేశారు.

రాజంపేటలో..

రాజంపేట : రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో భారత దేశ 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అలరించాయి. దేశభక్తి గీతాలకు నృత్యాలు, పిరమిడ్ విన్యాసాలు, సైనిక కవాతులు, దృశ్యరూపక ప్రదర్శనలు చూపరులను ఆకర్శింపజేశాయి. రాజంపేట శివ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన కరోనా వ్యాధి ప్రబలుతున్న లాక్ డౌన్ రోజుల్లో వైద్యుల సేవలు, కరోనాతో బాధలు పడిన తీరుతెన్నులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి అబ్బురపరిచారు. రాజంపేట కోర్టులో జాతీయ జెండాను మూడవ అదనపు జిల్లా జడ్జి మురళీకృష్ణ ఎగురవేసి వందన స్వీకారం చేశారు.

ప్రభుత్వ విప్ కొరముట్ల ఆధ్వర్యంలో..

రైల్వేకోడూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాలను తిరిగి వాటి రాజ్యాంగాలను గ్రహించి భారతదేశానికి ప్రత్యేక రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించారని తెలిపారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఆవిష్కారమవుతోందన్నారు. అలాగే పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు.

సిద్దవటంలో..

సిద్దవటం : 74వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం సిద్దవటం మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి శ్రీనివాసకళ్యాణ్, సిద్దవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ ముమ్మిడి శ్రీధర్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్‌రావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వెంకటమ్మ, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ తులసీ నాగప్రసాద్, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ ప్రసాద్, బెటాలియన్‌లో కమాండెంటు శ్రీనివాసరావు, సిద్దవటం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాగరాణి, అతికారి వెంకటయ్య తదితర చోట్ల జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం గావించారు.



ఒంటిమిట్ట: జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్

భారత రాజ్యాంగం లిఖిత పూర్వకమైనది

మన భారత దేశం రాజ్యాంగం లిఖిత పూర్వకమైనదని సిద్దవటం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసకళ్యాణ్ అన్నారు. మండలం లోని మాధవరం -1 గ్రామంలో ఉన్న హ్యాపీకిడ్స్ ఉన్నత పాఠశాలలో హాజరైన జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు కోర్టు విధులను నిర్వహిస్తుంటే చాలా సంతోషకరంగా ఉందన్నారు. మీరందరు న్యాయ విద్యను అభ్యసించాలన్నారు.

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

చిట్వేలి : 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్వేలి మండలంలోని గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ మురళీకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. చిట్వేలి సచివాలయం-2 లో ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి అధ్యక్షతన ఎంపీపీ చంద్ర, ఎల్‌వీ మోహన్‌రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు

ఘనంగా గణతంత్ర వేడుకలు

ఓబులవారిపల్లె : ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏపీటీడీసీ డైరెక్టర్ వి.సాయికిషోర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల నాగమ్మలు జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీర్ మున్నీ, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి, మంగంపేట ఏపీఎండీసీ కార్యాలయంలో సీపీఓ వెంకటరమణ, ఓబులవారిపల్లె ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గురుమహేష్ తదితర కార్యాలయాల్లో గౌరవ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సంబేపల్లె : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో గురువారం 74 వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంబేపల్లె పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ షరీఫ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు మహేశ్వరీబాయ్, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్‌ఆర్‌సీపి రాష్ట్రకార్యదర్శి చిదంబరంరెడ్డి, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి లు మూడు రంగుల జాతీయ జెండాను ఎగురవేశారు.

లక్కిరెడ్డిపల్లెలో..

లక్కిరెడ్డిపల్లె : ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



రాయచోటి: జెండా వందనం చేస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు

చిన్నమండెంలో..

చిన్నమండెం : మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ దివ్య జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో, బ్యాంకుల్లో, సచివాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐ అంజిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీరాములునాయక్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ దివ్య, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ రమేష్ జెండా ఎగురవేసి గౌరవవందనం చేశారు.

రామాపురంలో..

రామాపురం : ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితమే గణతంత్ర వేడుకలు జరుపుకొనే మహోత్తరమైన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. 74వ గణతంత్ర్య వేడుకలు మండలంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ విశ్వనాథరెడ్డి, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, ఉప మండల అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మాసన వెంకటరమణ, ఎంపీడీఓ హైదర్ వలీ జెండాను ఎగురువేసి వందనం స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యానందం, ఉపాధి కార్యాలయంలో ఏపీఓ సురేంద్రనాథరెడ్డి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రెడ్డమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కొండారెడ్డి, ఎంఆర్‌సీ భవనంలో ఎంఈఓ రామకృష్ణుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు విజయ్‌కుమార్, వినోద్ కుమార్, ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలో, గురుకుల పాఠశాలలో ఆయా ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేసి వందనం చేశారు. నల్లగుట్టపల్లె గ్రామ సచివాలయంలో సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుక జరిగింది.

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్టలో 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రెవెన్యు కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, సచివాలయంలో కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రెడ్డయ్య, స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ శ్వేత, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ మధుసూదన్‌రావు జెండా ఆవిష్కరణ చేసి, జాతీయ గీతం ఆలాపన చేశారు. ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బందికి ప్రభుత్వం తరపున వచ్చిన ప్రశంసా పత్రాలను డాక్టర్ వైస్ ఎంపీపీ గెడ్డం జనార్ధన్‌రెడ్డి అందజేశారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుక పండుగ వాతావరణంలో నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముద్దాబాబుల్‌రెడ్డి జెండా ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. వైద్యశాఖకు సంబంధించి ఎం.శివగౌరి, బీవీ కృష్ణయ్య, బి.ప్రసన్న కుమార్, లక్ష్మీదేవి, నాగజ్యోతి, శరత్ చంద్రరాజు, రాజేష్, అరుణ్‌కుమార్‌లకు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అలాగే విద్యుత్ శాఖకు సంబంధించి ఎంవీ చంద్రశేఖర్, పి.కుమార్, ఏ.రవీంద్రారెడ్డి, ఏ.ప్రసాద్‌లకు రాజంపేట సబ్ కలెక్టర్ అహ్మద్ ఖాన్ ప్రశంసా పత్రాలు అందించారు.

నందలూరులో..

నందలూరు (రాజంపేట) : నందలూరులో గురువారం ఉదయం జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి లత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు ఉదయశేఖర్‌రాజు, రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. భాస్కర్‌రావు, ప్రాథమిక పాఠశాలల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పెనగలూరులో..

పెనగలూరు : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో వాడవాడలా అత్యంత ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో, సచివాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్ రావు, తన సిబ్బందితో కలిసి జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండలాధ్యక్షురాలు సౌందర్య, జెడ్పీటీసీ సుబ్బరాయుడు, ఎంపీడీఓ వరప్రసాద్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ హేమాద్రి, పలు ప్రభుత్వ కార్యాలయాలలో జెండాను ఎగురవేశారు.

రాజంపేట రూరల్‌లో..

రాజంపేట రూరల్ : మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాయాల్లో గురువారం ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. సబ్ జైలు ఆవరణంలో సబ్ జైలర్ ఏ మల్లారెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు.

గాలివీడులో..

గాలివీడు : మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ దైవాదీనం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శేఖర్ నాయక్, వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకట శివకుమార్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న, రవిచంద్ర, గౌతమ్ పాఠశాలలో యాజమాన్యం పింటో, థామస్‌ల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు.

ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో..

రాయచోటి : అన్నమయ్య జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



గాలివీడు: విద్యార్థుల పేరెడ్, పిరమిడ్ విన్యాసాలు



రాజంపేట రూరల్: ఆకట్టుకున్న స్వాతంత్ర సమరయోధుల చిన్నారుల వేషధారణలు



సిద్దవటం: సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న విద్యార్థులు

సంక్షేమంతో పేదలకు ఆర్థిక భరోసా

గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : రాష్ట్రంలో పేదలకు ఆర్థిక భరోసాను అందించడమే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను అందిస్తున్నారని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండలంలోని మాధవరంపోడు సచివాలయం పరిదిలో మాధవరంపోడు, బిల్లిపాటిపల్లె, హరిజనవాడ గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ఆయా కుటుంబాలకు సీఎం జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా గత మూడున్నరేళ్ళలో చేకూరిన ప్రయోజనాలను బుక్‌లెట్ల అందజేస్తూ వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలోనే 98.5 శాతం నెరవేర్చామన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. గతంలో ఏదైనా ఒక పథకంలో లబ్ధి పొందాలంటే కాళ్ళరిగేలా కార్యాలయాలు, నాయకులు చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితులకు పూర్తి బిన్నంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, మల్లు రాజారెడ్డి, రామరాజు, మల్లు క్రిష్టారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, నాగేంద్రరాజు, మార్కెట్‌కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, వీపీఆర్‌కంద్రిక సొసైటీ చైర్మన్ సుదర్శన్‌రాజు, సుబ్బరామిరెడ్డి, సుబ్రమణ్యం, రామచంద్రారెడ్డి, సురేంద్ర, దామర్ల సిద్దయ్య, రమణారెడ్డి, రాజారెడ్డి, ఇర్ఫాన్, దాడిశెట్టి సిద్దు, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను వివరిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

పాదయాత్రకు సంఘీభావం

మండలంలోని మాధవరంపోడు హరిజనవాడ నుంచి ఒంటిమిట్ట వరకు పాదయాత్రగా బయలుదేరిన రామభక్తులకు గురువారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు సంఘీబావం తెలిపి పాదయాత్రలో కొనసాగారు.

'దళిత, గిరిజనుల చట్టాలను తెలుసుకోవాలి'

రాయచోటి అర్బన్ : దళితులు, గిరిజనులు తమకు రక్షణ కల్పించే, మేలు చేసే చట్టాలను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ అధికారి జాకీర్ హుస్సేన్ అన్నారు. గురువారం ఆయన డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లానేత మండెం సుధీర్‌కుమార్, నేతలు హరి, రామాంజులు, పండరయ్య, రెడ్డెయ్య, పెద్ద గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న జాకీర్ హుస్సేన్

ఘనంగా ఎమ్మెల్యే మేడా పుట్టినరోజు వేడుకలు

రాజంపేట : రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. దీంతో మేడాభవన్ కార్యకర్తలు, నేతలు, అధికారులతో సందడి వాతవరణం నెలకొంది. ఎమ్మెల్యేతో బర్త్‌డే కేక్‌ను కట్ చేయించి, పంచిపెట్టారు. ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

రాజంపేట రూరల్‌లో..

రాజంపేట రూరల్ : ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక ఈడిగపాలెంలోని స్టేట్ ఈడిగ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి చిదానందగౌడ్ తన కార్యాలయంలో ఎమ్మెల్యే మేడా జన్మదినాన్ని పురస్కరించుకొని అంగనవాడీ పాఠశాలల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రుచికరమైన భోజనం అందజేశారు. ముందుగా కేక్ కట్ చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దాసరి రమేష్‌గౌడ్, సెల్ మస్తాన్, కారు మస్తాన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఎంజీపురంలో మాజీ ఎంపీటీసీ యేసురు రెడ్డెయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడా పుట్టినరోజు వేడుకలను అట్టహసంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఒంటిమిట్ట: ఎమ్మెల్యే మేడా పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి

మనసున్న మా రాజు ఎమ్మెల్యే మేడా ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : మంచి మనసున్న మా రాజు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అని మండల వైస్ ఎంపీపీ గెడ్డం జనార్ధన్‌రెడ్డి కొనియాడారు. మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల వైస్ ఎంపీపీ గెడ్డం జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి 60వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముమ్మడి నారాయణ రెడ్డి, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ రఫీ, జేసీఎస్ మండల కన్వీనర్ రఘురాంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి విశేష కృషి

రాజంపేట రూరల్ : మండల పరిధిలోని పెద్దకారంపల్లి పంచాయతీ మిట్టమీదపల్లి పంచాయతీలలో రూ.63లక్షల వ్యయంతో రహదారుల నిర్మాణం గురువారం చేపట్టారు. ఈ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ముందుగా పెద్దకారంపల్లి పంచాయతీలోని ఉప్పరపల్లి గ్రామంలో రహదారి నిర్మాణానికి భూమి చేశారు. రూ.12లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఈ రహదారిని ప్రారంభించారు. అదే విధంగా మిట్టమీదపల్లి పంచాయతీలోని కొమ్మివారిపల్లి గ్రామంలో రూ.51లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రహదారికి పూజ చేసి ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడా కొనియాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ నల్లచట్టాలను రద్దు చేయాలి

రాయచోటి అర్బన్ : రైతాంగాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం తయారు చేసిన నల్లచట్టాలను వెంటనే రద్దు చేయాలని సీపీఐ అనుబంధ రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. రైతు నల్లచట్టాలను రద్దు చేయాలన్న డిమాండ్‌తో ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించి, నిరసన ప్రదర్శన చేశారు. నల్లచట్టాల రద్దుతోపాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు తెలిపారు. అలానే రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు శ్రీనివాసులు, విశ్వనాథనాయక్, సుధీర్ కుమార్, సుమిత్రమ్మ, ఎంఎస్‌సీ నేత రామాంజనేయులు, డీహెచ్‌పీఎస్ నేతలు హరి, శివాజీ, పండరయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన మోడీ ప్రభుత్వం

ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలును పూర్తిగా విస్మరించిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు, రాష్ట్రకమిటీ సభ్యులు నాగబసిరెడ్డిలు విమర్శించారు. కేంద్ర కమిటీల పిలుపుమేరకు గురువారం హామీల అమలులో బీజేపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులకు యిచ్చిన హామీలను అమలుచేయకుండా రైతులను మోసగించడం దారుణమన్నారు. పాలకులు స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అన్ని పంటలకు మద్దతుధరను కల్పించాలన్నారు. సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్ చంద్రశేఖర్, రామాంజులు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మణి, కెవిపియస్ నేత రామచంద్రలు మద్దతు ప్రకటించారు.

ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఉర్దూ కవి సమ్మేళనంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి : ఉర్దూ భాష అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వైఎస్‌ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం రాయచోటి డైట్‌లో అన్నమయ్య రాయచోటి అంజుమన్ తరక్కీ ఉర్దూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉర్దూ కవి సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలను అందరూ గౌరవించాలన్నారు. అందరూ మతసామరస్యంతో మెలగాలని కోరారు. ఉర్దూ జాతీయ సమైక్యతకు చిహ్నం అన్నారు. అంజుమన్ ప్రధాన కార్యదర్శి హాషీం, రూట జనరల్ సెక్రటరీ సిబాతుర్ రెహమాన్ మాట్లాడారు. మశాయక్ బోర్డు రాష్ట్ర నాయకులు జకావుల్లా, సిరాజుద్దీన్ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిచే డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వారికి సన్మానాలు చేశారు. కడప, రాయచోటి ఉర్దూ కవులు సత్తార్ ఫైజి, ఇస్మాయిల్, ఖలీల్, హాషీం, జాలిబ్, డాక్టర్ ఇమాంఖాసీంసాఖి, సదా, ఇంరోజ్, గౌస్ షాద్, సిమీవుల్లా రాహత్, దర్బార్ హావి, ఇస్మాయిల్‌ఫాజ్, నియాజ్‌లు దేశభక్తి గీతాలు, గజల్ గేయాలు వినిపించి శ్రోతులను అలరించారు. అనంతరం కవులకు మెమెంటోలు ప్రదానం చేశారు. డైట్ లెక్చరర్లు షఫీవుల్లా, అసదుల్లా కన్వీనర్స్ యహియా, ఆరీఫ్, తబ్రేజ్‌లు డైట్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ

రాయచోటి టౌన్ : పట్టణంలోని సరస్వతి నగర్‌లో పేదలకు హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. గురువారం జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. పంపిణీలో కమిటీ అధ్యక్షులు చల్లా జాషువా, కార్యదర్శి ఎస్. సురేష్, ట్రెజరర్ విజయలక్ష్మి, డైరెక్టర్ లలితమ్మ, కమిటీ సభ్యుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం



కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి



సీతారామ, కంప్యూటర్ ఆపరేటర్



ఉషారాణి, పంచాయతీ విస్తరణాధికారి

ఓబులవారిపల్లె : తమ విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వలీ, కానిస్టేబుల్ ఉపేంద్రలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. దీంతో ఓబులవారిపల్లె మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కిషోర్ కుమార్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఉత్తమ ఆర్‌బ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా కలెక్టర్ గిరీషా పీఎస్ చేతులు మీదుగా గురువారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు

రామాపురం : మండల పంచాయతీ విస్తరణ అధికారి ఉషారాణి కలెక్టర్ గిరిషా పీఎస్ చేతులు మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును అందుకున్నారు.

సీతారామ్‌కు ఉత్తమ సేవా అవార్డు

చిన్నమండెం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్, టైపిస్టుగా పనిచేస్తున్న సీతారామకు ఉత్తమ సేవా అవార్డును జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. దీంతో అధికారులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.